## క్లుప్తంగా

### కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్లను కలిసిన కె.కె.రాజు



కలెక్టర్ మల్లికార్జునకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

**సీతమ్మధార:** నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కలెక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబులను నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

### లలితా పీఠం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజర్ కృష్ణసేన్

**సీతంపేట:** లలితానగర్‌లోని లలితా పీఠం రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆదివారం పీఠం దర్బారు హాల్లో పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ ఆవిష్కరించారు. పీఠం మొదటి పీఠాధిపతి దక్షిణామూర్తి పరమహంస, రెండో పీఠాధిపతి అవ్యక్తనంద మహరాజ్, మూడో పీఠాధిపతి శివచిదానంద భారతీ స్వామి, ప్రస్తుత పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి లలితాదేవి చిత్రాలతో క్యాలెండర్‌ను చూడముచ్చటగా రూపొందించారు. కార్యక్రమంలో పీఠం అర్చకులు పాల్గొన్నారు.

### వేడుకగా కళింగ వైశ్య సంఘు వార్షికోత్సవం



విజేతలకు బహుమతి అందిస్తున్న కె.కె.రాజు

**సీతంపేట:** అక్కయ్యపాలెం కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం 12వ వార్షికోత్సవం శివాజీ పార్కులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వన భోజన కార్యక్రమం నిర్వహించారు. నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అతిథులను సంఘు ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

### ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాదులు



మాట్లాడుతున్న వి.వి.లక్ష్మీనారాయణ

**సీతంపేట:** ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులు పటిష్టంగా ఉండాలంటే ఎన్నికల వ్యవస్థ బలంగా ఉండాలని సీబీఐ మాజీ జేడీ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. 'ఎన్నికల సంస్కరణలు-కల నుంచి వాస్తవానికి' అనే అంశంపై ద్వారకానగర్ పౌర గ్రంథాలయలో ఆదివారం జరిగిన అభిప్రాయ సేకరణలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు మొక్కుబడి తంతుగా మారకూడదని, వాటికి నేరస్తులను దూరం చేయాలన్నారు. నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి కంటే నోటా ఓట్లు ఎక్కువ ఉంటే. ఆ ఎన్నిక రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ఒకేసారి జరగాలన్నారు. ఎవరైనా చనిపోయినా, పదవికి రాజీనామా చేసినా తర్వాత ఎక్కువ ఓట్లు సాధించిన వ్యక్తికి ఆ స్థానం ఇవ్వాలే తప్ప మళ్లీ ఎన్నిక నిర్వహించరాదన్నారు. ఎన్నికల సంస్కరణలకు సంబంధించి సుమారు 15 అంశాలపై పలువురు చర్చించారు. సమావేశంలో గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.విజయ్‌కుమార్, డి.ఎస్.వర్మ పాల్గొన్నారు.



# పింఛన్‌దారుల్లో నూతనోత్సాహం

'ఉత్తర'లో కొత్త పింఛన్ల పంపిణీ



53వ వార్డులో పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ బర్కత్ అలీ



54వ వార్డులో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కె.కె.రాజు, లబ్ధిదారులు

**సీతంపేట:** ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు నర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవ్వాతాతల కష్టాలను ప్రజాసంకల్ప యాత్రలో స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాడే పెన్షన్లను క్రమంగా రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా గత నెల వరకు రూ.2500 అందుకుంటున్న పెన్షన్ల పెంపుతో ఈ నెల 1 నుంచి రూ.2,750 పంపిణీ చేపట్టారు. సోమవారం ఉదయం 25వ వార్డులో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ చేతుల మీదుగా పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు భోగవిల్లి గోవింద్, సానబోయిన సురేష్, సూకరాజు, హరికృష్ణ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**మాటిచ్చారు.. పింఛన్ పెంచారు..**

**కంచరపాలెం:** జీవీఎంసీ 54వ వార్డు మర్రిపాలెం పరిధి మహారాణి వీధి, బాపూజీనగర్ పార్టీ కార్యాలయంలో 267, 299, 300, 304, 307, 308 సచివాలయాలకు సంబంధించిన లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ చల్లా రజని ఆధ్వర్యంలో నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు వాటిని అందజేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ నాడు ప్రజాసంకల్ప యాత్రలో అవ్వాతాతల కష్టాలను గుర్తించి పింఛన్లను దఫాదఫాలుగా పెంచుతూ రూ.3 వేలు ఇస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాటిచ్చారని గుర్తుచేశారు. దాని ప్రకారమే సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వైఎస్సార్ పింఛన్ కానుక పథకంపై తొలి సంతకం చేశారన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెంచిన పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌పై అవ్వాతాతల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-5 ఏపీడీ పద్మ, పార్టీ నాయకులు కె.పి.ఆర్.రావు, చిరంజీవి, అచ్యుతరావు, ప్రసాద్, నరసింగ్, పి.శ్రీను, లక్ష్మిరెడ్డి, నాగరాజు, ఆయా సచివాలయాల వెల్ఫేర్ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రశాంతినగర్‌లో పింఛన్ అందిస్తున్న సెక్రటరీ దేవి, వలంటీర్లు, కన్వీనర్ పట్నాయక్

**24వ వార్డులో..**

**సీతమ్మధార:** జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. క్రాంతినగర్‌లో 950 మందికి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీనే పెన్షన్ సొమ్ము అందిస్తోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

**45వ వార్డులో..**

**తాటిచెట్లపాలెం:** జీవీఎంసీ 45వ వార్డులో లబ్ధిదారులకు వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. తాటిచెట్లపాలెం బజార్(255) సచివాలయం పరిధిలో నియమితులైన కన్వీనర్ జీవీఎస్ఎస్ఆర్ పట్నాయక్ ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ బొట్టా దేవి, వలంటీర్లు లావణ్య, జగదీశ్వరిలతో కలిసి పలువురికి పెన్షన్లు అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



సీతంపేటలో పెన్షన్ సొమ్ము అందజేస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యుడు సారిపిల్లి గోవింద్



24వ వార్డులో పెన్షన్లు అందిస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

**50, 53 వార్డుల్లో..**

**మర్రిపాలెం:** వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సూచనల మేరకు 53వ వార్డులో ఆదివారం కార్పొరేటర్ బర్కత్ అలీ లబ్ధిదారులకు పెరిగిన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుజ్జు వెంకటరెడ్డి, అలజంగి కృష్ణ, రామారావు, హనుమంతు, మహిళా నాయకులు బూస రామలక్ష్మి, శ్రీదేవి, జయ, పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

- 50వ వార్డులో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ సూచనల మేరకు లబ్ధిదారులకు వార్డు కన్వీనర్లు ససవల నారాయణస్వామి, నసవల రోజా, ధనుంజయ్ ,వార్డు వలంటీర్లు చేతుల మీదుగా పెన్షన్‌లు అందజేశారు. అదనపు పింఛన్ అందుకున్న అవ్వాతాతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మికం

# వైకుంఠుడి దర్శనం ప్రాప్తిరస్తు

- నేడు ఉత్తర ద్వార దర్శనం
- ఆలయాల్లో ఘనంగా ఏర్పాట్లు



లలితా పీఠంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం

**సీతంపేట:** ధనుర్మాస శుద్ధ ఏకాదశిని వైకుంఠ లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ రోజున వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని, వైష్ణవాలయాల్లో మహావిష్ణువుని దర్శించుకోవడం కోసం భక్తులు ఉత్తర ద్వారం వద్ద నిరీక్షిస్తుంటారు. సోమవారం శ్రీమన్నారాయణుడికి ప్రీతిపాత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఘనంగా ఏర్పాట్లు చేశారు.

**ముస్తాబైన ఆలయాలు**

అక్కయ్యపాలెం లలితానగర్ లలితా పీఠంలో వేంకటేశ్వర స్వామి, శ్రీనివాసనగర్‌లోని లక్ష్మీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని, మండపాన్ని పూల దండలతో అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లు, బారికేడ్లు, షామియానాలు సిద్ధం చేశారు. లలితా పీఠంలో ఉత్తర ద్వార దర్శనం, ఊంజల్ సేవ, చందన అలంకారంలో శ్రీవారి దర్శనం కలిప్తున్నట్టు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య కైంకర్యంతోపాటు ఊంజల్ సేవ, పూలంగి సేవ, విశేష అర్చన, విశేష అలంకరణతో శ్రీవారి ఉత్తర ద్వార దర్శనానికి సోమవారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు అనుమతించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



శ్రీనివాసనగర్ ప్రసన్న వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

## కలియుగ వెంకన్న ఆలయంలో ఏర్పాట్లు పూర్తి

**కంచరపాలెం:** స్థానిక తిక్కవానిపాలెం కలియుగ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు చామర్తి శంకర్‌శర్మ, జగనాథశర్మ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పద్మావతి, అలమేలు మంగమ్మ సమేత వెంకన్నకు ప్రాతఃకాల తిరువారాధన, అష్టోత్తరాలు, తులసీదళ బిల్వార్చన జరిపారు. గోవింద మాలధారులు ఇరుముడులు కట్టి దీక్షలు పూర్తి చేశారు. గోవింద నామస్మరణంతో ఆలయం మార్మోగింది. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం జరిగే ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామాధ్యక్షుడు ఉమ్మిడి వాసుదేవరావు తెలిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



ప్రత్యేక పూజల్లో అర్చకులు, గోవింద మాలధారులు

## షిర్డీసాయికి క్షీరాభిషేకం

**సీతమ్మధార:** నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం సీతమ్మధారలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయి బాబా దేవాలయంలో ప్రధాన అర్చకుడు రాజాస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా పాదాలకు భక్తులు స్వహస్తాలతో క్షీరాభిషేకం చేశారు. ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు దర్శనమిచ్చారు.



సాయిబాబా పాదాల వద్ద క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు

## వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు

**సీతమ్మధార:** న్యూ ఇయర్ సందర్భంగా ఆదివారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబును సీతమ్మధారలోని తన నివాసంలో విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, సమన్వయకర్తలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



పంచకర్ల రమేష్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతున్న కె.కె.రాజు, కార్పొరేటర్లు

## కార్యాలయాల్లో న్యూ ఇయర్ సందడి

**సీతమ్మధార:** జీవీఎంసీ 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజుకు పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి కె.కె.రాజు ఆధ్వర్యంలో ఆయనతో పార్టీ నాయకులందరూ కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డైరెక్టర్లు, చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

**మారిటైం బోర్డు కార్యాలయంలో..**

సీతమ్మధారలోని మారిటైం బోర్డు కార్యాలయంలో చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాయల సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డిని కలిసిన కార్పొరేటర్లు

## డీఆర్ఎం దంపతులకు సత్కారం

**తాటిచెట్లపాలెం:** డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) అనూప్‌కుమార్ సత్పతిని దొండపర్తిలోని ఆయన నివాసంలో ఆదివారం సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు, డిఫెన్స్ కౌన్సెల్ అప్పారావు మహదేవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్ఎం, ఈకార్వో ప్రెసిడెంట్ పారిజాత సత్పతి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రైల్వే న్యూకాలనీ షిర్డీసాయిబాబా ధ్యాన మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సూకల శేష గిరిరావు, త్రిపురాన రాంబాబు కమిటీ సభ్యులు, నాయకులు డి.జగన్నాథరావు, నక్కిన చంద్రరావు, యు.ధర్మరాజు, రాము, గురునాథ్, చిన్నారావు, రామారావు, ప్రసన్నకుమార్, మహదాస్యం శ్రీనివాసరావు, జి వరలక్ష్మి, చిత్రాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



డీఆర్ఎం అనూప్‌కుమార్, పారిజాత సత్పతి దంపతులను సత్కరిస్తున్న అప్పారావు మహదేవ్, ధ్యాన మందిర ప్రతినిధులు

## అలరించిన సంగీత విభావరి

**సీతంపేట:** న్యూ ఇయర్ సందర్భంగా మెలోడి క్రియేటర్స్, శృతిలయ, రస రాగ మాధురి సంగీత సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో కమ్మని కలలకు ఆహ్వానం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. శృతిలయ ప్రభాకర్, ఎస్.రాజేశ్వరి, ఎం.ఎస్.మాధవ్, హారిక, హేమంత్, సాత్విక, నిహారిక, మెలొడీ సత్యనారాయణ, శైలజా మెరాజ్ తదితరులు పలు చిత్రాల్లోని హిట్ సాంగ్స్ పాడి అలరించారు.



పాటలు పడుతున్న గాయనీగాయకులు

## యోగసిద్ధాంజనేయుడికి ప్రత్యేక పూజలు

**మురళీనగర్:** సూర్యానగర్-2 జాతీయ రహదారి వద్ద వెలసిన యోగసిద్ధాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో స్వామికి ఆదివారం ఉదయం 5.00 గంటలకు మంగళధ్వని, 5.30 గంటలకు సుప్రభాత సేవ నిర్వహించారు. స్వామిని శ్రీవైకుంఠ నారాయణోపాసన మారుతిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తమలపాకులతో అర్చన చేశారు. సాయంత్రం అర్చన జరిపారు.



నారాయణోపాసన మారుతిగా స్వామి

# కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి..

- ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఉత్తర నియోజకవర్గ ప్రజలు కోటి ఆశలతో కొత్త ఏడాది 2023లోకి అడుగుపెట్టారు. ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2022కు గుడ్ బై చెబుతూ శనివారం రాత్రంతా ఆటపాటలతో సందడి చేశారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు చేశారు. రోజంతా విందులు, వివిధ కార్యక్రమాలతో సంతోషంగా గడిపారు.

**సీతంపేట:** కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సీతంపేటలోని దుర్గాగణపతి ఆలయం, పార్వతీశ్వరాలయం, అక్కయ్యపాలెం పాలబూత్ సెంటర్‌లోని షిర్డీసాయి మందిరం, రామలింగేశ్వరాలయం, లలితా పీఠంలోని లలితాదేవి ఆలయం, అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లోని శ్రీలక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో ప్రత్యేక దర్శనాలు కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. దుర్గాగణపతి ఆలయంలో గణపతి హోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు.

**యువత సందడి**

**సీతమ్మధార:** సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్‌లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లతో యువత అలరిస్తూ సందడి చేశారు.

**అత్యంత ఉత్సాహంగా ..**

**మురళీనగర్:** మురళీనగర్ పరిసర వార్డుల్లోని ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మురళీనగర్ రామాలయంలో భక్తులు విశేష పూజలు జరిపారు. షిర్డీసాయి ఆలయంలో సాయినాథుడికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక హారతి సమర్పించారు. గురుచరిత్ర పారాయణం పుస్తకాలను ఆవిష్కరించి భక్తులకు అందించారు. వైశాఖి స్పోర్ట్స్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో వాచ్‌మెన్ కుటుంబానికి వాకర్ బి.సూర్యనారాయణ వస్త్రాలు అందజేశారు. జ్యోతిర్మయి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.



వైశాఖి స్పోర్ట్స్ పార్కులో వాచ్‌మెన్ కుటుంబానికి వస్త్రాలు అందిస్తున్న సూర్యనారాయణ

**ఆరోగ్య కేంద్రంలో సందడి**

**కంచరపాలెం:** స్థానిక రామ్మూర్తిపంతులుపేటలోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మట్టా శశిప్రియాంక ఆధ్వర్యంలో ఆదివాకం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైద్య సిబ్బంది కేక్ కట్‌చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు కొత్త ఏడాదిలో ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయాల ఏఎన్ఎంలు, టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**గోపాలపట్నం/కూర్మన్నపాలెం :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదానికి సంబంధించి ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్లపూడికి చెందిన సందీప్ ఓలా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. నలుగురు ఫ్రెండ్స్‌తో కలసి న్యూ ఇయర్ కావడంతో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత బీచ్‌కు వెళ్లారు. తిరిగి ఉదయం 4 గంటల సమయంలో బయలుదేరారు. ఎయిర్‌పోర్టు జంక్షన్ దాటిన తర్వాత ముందు వెళ్తున్న లారీ కుడివైపు సిగ్నల్ లేకుండా తిరగడంతో వెనకకారులో వస్తున్న వారు అదుపు చేయలేక ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వడ్లపూడికి చెందిన సందీప్ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో ముగ్గురు చిన్నచిన్న గాయాలతోబయటపడ్డారు.

**కుటుంబంలో విషాదం**

చిన్నతనం నుంచి కిరాణా దుకాణాల్లో పని చేస్తూ..ఎలక్ట్రికల్ పనులు నేర్చుకు ని భీమవరంలోని ఓలా ఎలక్ట్రికల్ వాహనాల కంపెనీలో చేరాడు. తండ్రి ఫార్మా కంపెనీలో చిరుద్యోగి. తల్లి ఆరోగ్యం కూడా అంతంతమాత్రంగా ఉంది. చేతికి అందొచ్చిన కొడుకు అర్ధంతరంగా తనువు చాలించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



జాతీయ రహదారిపై లారీని ఢీకొట్టిన కారు (ఇన్‌సెట్) మృతుడు సందీప్ (ఫైల్)

## ఘనంగా రెయ్యి వెంకటరమణ జన్మదిన వేడుకలు



కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కె.కె.రాజు, కటుమూరి సతీష్, పార్టీ నాయకులు

**మర్రిపాలెం:** జీవీఎంసీ 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాధవధార మాధవ స్వామి కల్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో ఆయనకు ముఖ్య అతిథి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులందరూ కలిసి వివిధ రకాల కేకులను కార్పొరేటర్‌తో కట్‌చేయించారు. అనంతరం కె.కె.రాజు, రెయ్యి వెంకటరమణలను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వార్డు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.